



కలెక్టరేట్‌లో పర్యటిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి బుగ్గన

సేవకు సత్కారం...

- కరోనా కాలంలో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం సేవలు మరువలేనివి
- సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నిర్వహించే సేవా కార్యక్రమాలకు పూర్తి సహకారం
- సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శౌరిల్, ప్రముఖ వ్యాపారవేత్త వాహీద్ హుస్సేన్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కరోనా సమయంలోనే కాకుండా నిరంతరం సేవలందించే వైద్యులను, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలకు తమవంతుగా సేవలు అందిస్తున్న వైద్యులను గుర్తించి సన్మానించారు. శనివారం డాక్టర్స్ డే సందర్భంగా కర్నూలు నగరంలోని కార్మిక, కర్షక భవన్‌లో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో వైద్యులకు అభినందన సభ నిర్వహించారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఛైర్మన్ కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శౌరిల్, ప్రముఖ వ్యాపారవేత్త వాహీద్ హుస్సేన్ మాట్లాడారు. మున్ముందు సుందరయ్య స్ఫూర్తికేంద్రం నిర్వహించే సేవా కార్యక్రమాల్లో తాము కూడా ప్రత్యక్షంగా పాల్గొని సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వాణిజ్య, కార్పొరేట్ వైద్యం పేరుతో రోగులను పట్టిపీడిస్తూ రూ.కోట్లకు పడగలెత్తుతున్న వైద్యశాలల్లో పని చేస్తున్న వారిలా కాకుండా సేవా దృక్పథంతో తమకున్న సమయాన్ని పేదల కోసం కేటాయించి సేవలు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. కరోనా సందర్భంగా సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నిర్వహించిన సేవా కార్యక్రమాలు గమనించామన్నారు. సేవలు అందించిన కరోనా వారియర్స్‌ను అభినందించాలని తమ మనసులో ఉందన్నారు. ఇలాంటి సందర్భాల్లో వారిని అభినందించే అవకాశం వచ్చిందన్నారు. ఇకముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో సేవలందించే వారియర్స్‌కు సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. భవిష్యత్తులో తాము కూడా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని సేవలు అందిస్తామన్నారు. డాక్టర్ నాగభూషణ రావు మాట్లాడుతూ... తమకు ఇటువంటి సత్కారాలు ఇష్టం ఉండదని తెలిపారు. కానీ ఇతర వైద్యులకు ప్రోత్సాహంగా ఉంటుందని కొందరు పెద్దలు సూచించడంతో సత్కారానికి అంగీకరించామని చెప్పారు. డాక్టర్ భరత్ మాట్లాడుతూ... తమ తండ్రి సీతారామశాస్త్రి ప్రోత్సాహంతో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని చెప్పారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నిర్వహించే సేవా కార్యక్రమాలు తనను ఆకర్షించాయని తెలిపారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఇచ్చే పిలుపులను అందుకని రాబోవు కాలంలో తమ సేవలు అందిస్తామని చెప్పారు. అనంతరం సేవలు అందించిన వైద్యులను సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ భరత్, డాక్టర్ సంధ్య, డాక్టర్ పర్వీన్, డాక్టర్ భావన కుమార్, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జెఎన్.శేషయ్య, మహిళా సంఘం రాష్ట్ర నాయకులు పి.నిర్మల, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్.అలివేలు, నాయకులు కెఎస్.పద్మ, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నాయకులు ఎం.బసయ్య, జె.రంగస్వామి, మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు ప్రసాద్ శర్మ, ఖలీల్, సాహితీ స్రవంతి రాష్ట్ర నాయకులు జంధ్యాల రఘుబాబు, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ.పుల్లారెడ్డి, యాకోబు, యుటిఎఫ్ నాయకులు జయరాజు పాల్గొన్నారు.



వైద్యులను సన్మానిస్తున్న స్ఫూర్తికేంద్రం నిర్వాహకులు



అభినందన సభకు హాజరయిన నాయకులు

కలెక్టరేట్ ఆధునీకరణకు చర్యలు

- జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని కార్యాలయ భవనాల ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి వెల్లడించారు. శనివారం కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని ప్రభుత్వ కార్యాలయాల భవనాలను మంత్రి బుగ్గన, కలెక్టర్ డాక్టర్ జి.సృజనతో కలిసి పరిశీలించారు. అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆధునీకరణ అంశంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్ వేణుగోపాల్ కలెక్టరేట్ ఆధునీకరణను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడారు. ప్రస్తుతం జిల్లా విభజన నేపథ్యంలో అవసరానికి అనుగుణంగా భవనాలను ఆధునీకరించే విధంగా డిజైన్ తయారు చేయాలని ఆర్కిటెక్ట్‌కు సూచించారు. కలెక్టరేట్ ముందు భాగాన్ని, సునయన ఆడిటోరియాన్ని అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని తెలిపారు. శిథిలమైన భవనాలను తొలగించి ఓపెన్ స్పేస్ ఉండేలా చూడాలన్నారు. వాష్ రూమ్స్ బాగుండాలని సూచించారు. మరమ్మతులు చేసిన తర్వాత ఆయా కార్యాలయ అధికారులు వారి కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అందుకను గుణంగా ప్రత్యేకమైన ఎస్ఒపి అమలు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్‌ను మరికొంత మార్పులతో రూపొందిస్తామని తెలిపారు. జెసి నారపురెడ్డి మౌర్య, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఉన్న కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

మరో విద్యుత్

ఉద్యమం అవసరం..

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

వివిధ రూపాల్లో ప్రజలపై భారాలు మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లుల్లో వివిధ పేర్లతో సామాన్యులపై బాదుడు వేసింది.. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ (ఎఫ్‌పిసిఎ) పేరుతో ఈనెల నుంచి సామాన్యులపై విద్యుత్ బిల్లులో భారాన్ని మోపింది. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకు వాడుకున్న విద్యుత్ వినియోగాన్ని 18 ఇన్‌స్టాల్‌మెంట్స్ తీసి ట్రూ అప్ చార్జీలు యూనిట్‌కు అప్పట్లో వినియోగించిన యూనిట్‌కు 7 పైసల చొప్పున వసూలు చేస్తున్నారని విద్యుత్ శాఖ చెబుతోంది. 2021-2022 సంవత్సరంలో ఏప్రిల్, మే, జూన్‌లో వాడుకున్న వినియోగానికి సంబంధించి అప్పట్లో వాడుకున్న వినియోగానికి యూనిట్‌కు 23 పైసల చొప్పున ట్రూ అప్ భారం విధించారు. ఆ నెలకు సంబంధించిన విద్యుత్ బిల్లు జూన్ నెలలో వచ్చింది. అందులో సామాన్యులపై పెంపు భారం పడింది. గతేడాది ఆగస్టు నుంచే తొలి విడత ట్రూ అప్ చార్జీలను వసూలు చేస్తుండగా ఈనెల నుంచి రెండో విడత ట్రూ అప్ చార్జీలను వసూలు చేస్తుండడంతో సామాన్యులపై అదనపు భారం పడుతోంది. మరో వైపు ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజి కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ రూపంలోనూ బాదుడు వేసింది. జిల్లా ప్రజలపై ట్రూ అప్ రూపంలో ఈ ఒక్క నెలలో రూ.3 కోట్లు, ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజి కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ రూపంలో రూ.8 కోట్ల పైచిలుకు భారం పడింది. ప్రభుత్వం భారం మోపుతున్నా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రాకపోవడం వల్లే ప్రభుత్వం మళ్లీ భారాలు వేస్తూ పోతోంది. ప్రభుత్వ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, మహా ధర్నాలు చేపట్టారు. ఇదే ఆందోళనలను ఉద్యమం వైపు తీసుకెళ్లాలి. ఆనాటి విద్యుత్ అమరుల స్ఫూర్తితో మరో విద్యుత్ ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మండుతున్న ధరలు...

కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. వంటింటికి చేరకముందే ధరలు ఉడుకుతున్నాయి. అకాల వర్షాలు కూరగాయల దిగుబడిపై ప్రభావం చూపాయి. వడగండ్ల వర్షాలకు కూరగాయలు కుళ్లిపోయి పంటలు దెబ్బతిన్నాయి. మరోవైపు ఎండలు కూడా మండిపోవడంతో కూరగాయల సాగుపై ప్రభావం పడింది. ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న కూరగాయల ధరలు కుతకుత ఉడుకుతున్నాయి. జిల్లాలో మధ్య తరగతి కుటుంబాలు కూరగాయలు చూస్తేనే వణికిపోయే పరిస్థితి వచ్చింది. ఏ కూరగాయల ధర చూసినా కిలో వందకు పైగానే పలుకుతున్నాయి. అన్ని వంటకాల్లో తప్పనిసరిగా ఉపయోగించుకునే టమోటా కిలో రూ.130కి చేరింది. మిర్చి ధర రూ.120కి చేరుకుంది. కిలో వంకాయలు రూ.46, కాకరకాయలు రూ.60, క్యాలిఫ్లవర్ రూ.56, క్యారెట్ రూ.56, బీన్స్ రూ.100కు విక్రయిస్తున్నారు. కిలో చిక్కుడు కాయలు రూ.90కి అమ్ముతున్నారు. ధరల పెరుగుదల రైతులకు ఊరటనిచ్చినా వినియోగదారులు మాత్రం విలవిల్లాడుతున్నారు.



పొదుపు మహిళలకు చేయూత

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

పొదుపు సంఘాల మహిళలు మత్స్య శాఖ ద్వారా లబ్ధి పొంది ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో ఫిష్ కియోస్క్ యూనిట్ ద్వారా వారిని ప్రోత్సహించినట్లు కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. శనివారం సుంకేసుల గ్రామంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు సబ్సిడీతో ఏర్పాటు చేసిన ఫిష్ కియోస్క్ యూనిట్‌ను సెర్ఫ్ సిఇఒ ఎమ్‌డి.ఇంతియాజ్, కలెక్టర్ డాక్టర్ జి.సృజనతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సుంకేసుల గ్రామంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఫిష్ కియోస్క్ యూనిట్‌ను పొదుపు సంఘాల మహిళల ఉపాధి కోసం మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఫిష్ కియోస్క్ యూనిట్ ఏర్పాటుకు గాను పొదుపు సంఘాల మహిళల సభ్యులు సొసైటీగా ఏర్పడడంతో వారికి మత్స్య శాఖ నుంచి 60 శాతం సబ్సిడీ ఇవ్వడంతో పాటు, లబ్ధిదారుల వాటా 40 శాతం ఉంటుందన్నారు. వీరికి ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్ (పిఎంఎఫ్ఎంఈ) ద్వారా 35 శాతం ఆర్థిక సహాయం కూడా ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఫిష్ కియోస్క్ యూనిట్ ద్వారా తాజా చేపలతో పాటు చేప ఉత్పత్తులు కూడా విక్రయించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, ఎంపిపి వెంకటేశ్వరమ్మ, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ వెంకట సుబ్బయ్య, మత్స్య శాఖ అధికారి శ్యామల, స్త్రీ సొసైటీ అధ్యక్షులు సునీతమ్మ, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.



ఫిష్ కియోస్క్‌ను ప్రారంభిస్తున్న సెర్ఫ్ సిఇఒ ఇంతియాజ్, కలెక్టర్ సృజన

ఎల్ఎల్‌సి పనుల్లో

నాణ్యతకు తిలోదకాలు

- పనులను కలెక్టర్ పరిశీలించాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆలూరు

కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని ఎల్ఎల్‌సి పనుల్లో నాణ్యత లోపించి రూ.కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి మండిపడ్డారు. శనివారం హాలహర్వి మండలంలో 165 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న కాంక్రీట్ పనులను సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకుల బృందం పరిశీలించింది. అనంతరం ఆలూరు జ్యోతిబసు భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎల్ఎల్‌సి ఆధునీకరణ పనుల్లో నాణ్యత లోపించి కాంక్రీట్ బెడ్ 3 అంగుళాల మందంతో వేస్తున్నట్లు తెలిపారు. చిన్న కంకర సైజ్, కంకర డస్ట్‌తో బెడ్ వేసి పనులు చేస్తున్నారని అన్నారు. చేసిన పనులకు వాటర్ క్యూరింగ్ చేయకపోవడంతో పగుళ్లు వచ్చాయన్నారు. ఎల్ఎల్‌సి అధికారులు పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్లకు పనులు అప్పజెబితే పనుల్లో నాణ్యత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ప్రతేడాది రూ.కోట్ల నిధులు వెచ్చించినా ఎల్ఎల్‌సి నీటి ద్వారా 1.50 లక్షల ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉండగా 80 వేల ఎకరాల్లోపే నీరు అందుతోందని తెలిపారు. గతేడాది 121 కిలోమీటర్ల దగ్గర వరద తాకిడికి బ్రిడ్జి పిల్లర్ కొట్టుకుపోయిందని, ఈ విషయం ఇరు రాష్ట్రాల అధికారులకు, పాలకులకు తెలిసినా ఇంతవరకు పనులు పూర్తి కాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శమని తెలిపారు. కలెక్టర్ డాక్టర్ సృజన ఎల్ఎల్‌సి పనులను పరిశీలించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రామాంజనేయులు, పిఎస్.రాధాకృష్ణ, వెంకటేశులు, ఆలూరు నాయకులు కెపి.నారాయణ స్వామి, షాకీర్, కృష్ణ, ఈరన్న, తిమ్మప్ప, విఠల్, మైనా, గోవర్ధన్ పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ సురేష్

రక్తదాతలే ప్రాణదాతలు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్ : రక్త దానం చేసిన వారందరూ ప్రాణదాతలుగా నిలిచిపోతారని వైద్యులు సురేష్, నాగేశ్వరయ్యలు అన్నారు. ఎపి మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటీవ్ యూనియన్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవ సందర్భంగా శనివారం యూనియన్ భవనంలో రక్తదాన శిబిరాన్ని కర్నూల్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్లు సురేష్, నాగేశ్వరయ్యలు హాజరై మాట్లాడారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపుగా 30 మంది రక్తదానం చేశారన్నారు. ప్రజా ఆరోగ్య వేదిక కన్వీనర్ ప్రసాద్ శర్మ మాట్లాడుతూ సమాజ సేవలో మెడికల్ రెప్రెజెంటేటీవ్స్ భాగం పంచుకుంటున్నారని, ముఖ్యంగా ఉచిత వైద్య శిబిరాలు, కోవిడ్ సమయంలో వారు నిర్వహించిన పాత్ర వెలకట్టలేమని అన్నారు. డాక్టర్స్ కూడా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకట్, కోటేశ్వరరావు, బసవరాజు, జిల్లా నాయకులు మారుతి, శేషాద్రి, ఖలీల్, శివరంగ, రాఘవేంద్ర, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్యాలకుర్తి రమేష్

ప్రజాశక్తి - కోడుమూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామానికి చెందిన పద్మశాలి రమేష్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.అనంతరామ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూల్ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ ఆశీస్సులతోనే ఈ పదవి వచ్చిందని రమేష్ తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ సంజీవ్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

పద్మశాలీయుల అభివృద్ధికి కషి చేస్తా : డైరెక్టర్

కర్నూలు క్రైమ్ : పద్మశాలీయుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డ రమేష్ అన్నారు. ఎంపీ కార్యాలయంలో కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో పద్మశాలీయులు, చేనేతలకు ఆర్థిక, రాజకీయ, సామాజికంగా ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.



డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధం ఆవిష్కరణ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ప్రజాశక్తి దినపత్రిక ఆధ్వర్యంలో ప్రచురించిన వైద్యుల దినోత్సవ ప్రత్యేక అనుబంధంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రామగిడ్డయ్య ఆవిష్కరించారు. శనివారం డిఎంహెచ్ఒ చాంబర్లో డాక్టర్స్ డే ప్రజాశక్తి ప్రత్యేక అనుబంధం ఆవిష్కరణ కార్యక్రమం డివిజన్ ఇంచార్జి ఎల్లాగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐఒ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిపిఎంఒ ఉమాదేవి, ఎఒ డాక్టర్ నాగప్రసాద్, ఆర్‌బిఎస్‌కె జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శైలేశ్, డెమో డాక్టర్ ప్రమీల, హెచ్ఇఒ శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, డిపిహెచ్ఎం ఇందిరా, పిహెచ్ఎన్ మీనాక్షి, విజయలక్ష్మి, ప్రజా ఆరోగ్య వేదిక కన్వీనర్ ప్రసాద్ శర్మ, ప్రజాశక్తి విలేకరులు నీలం సత్యనారాయణ, మునిస్వామి, ఎగ్జిక్యూటీవ్‌లు హరికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక అనుబంధంను ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ రామగిడ్డయ్య తదితరులు

'చందన బ్రదర్స్'లో సరికొత్త ఆఫర్స్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ ఆఫీస్ ఎదురుగా ఉన్న చందన బ్రదర్స్ జ్యువెలర్స్, టెక్స్‌టైల్స్ షాపింగ్ మాల్‌లో ఆషాడం సందర్భంగా ఆషాడం పబ్లిక్ సేల్ పేరుతో ఆఫర్స్ ప్రారంభమయ్యాయని చందన బ్రదర్స్ మేనేజర్ శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ సేల్‌లో భాగంగా ప్రతి రూ. 3 వేల కొనుగోలుపై ఒక చీర, ప్రతి రూ. 6 వేల కొనుగోలుపై పట్టుచీరను ఉచితంగా పొందవచ్చని తెలిపారు. సెమీపట్టు, ఫ్యాన్సీ పట్టు, హెవీ పట్టు, కల్పవృక్ష పట్టు, బెనారస్ లైట్ వెయిట్‌పై 50 శాతం వరకు డిస్కౌంట్, హ్యాండ్లూమ్ మగ్గం చీరలపై 11 శాతం, కాటన్ చీరలపై 25 శాతం, నేత్రావతి స్కిల్ పట్టు, కావేరి జరీ స్కిల్ పట్టు, భాగల్పూర్ సారీస్‌పై 49 శాతం, గద్వాల్ హ్యాండ్లూమ్స్, కంచి టిష్యూపై 45 శాతం డిస్కౌంట్ ఇచ్చినట్లు చెప్పారు. రష్యన్ జార్జెట్, మార్బుల్ షిఫాన్, ఇటాలియన్ క్రేప్, రోజ్ సిల్క్ షిఫాన్, టర్కీ క్రేప్, సూరత్ ఫాన్సీపై వన్ ప్లస్ టు ఆఫర్ ఉందని తెలిపారు. ఆరని పట్టు, మదనపల్లి పట్టు, ధర్మవరం పట్టు, పై వన్ ప్లస్ టు ఆఫర్స్. డ్రెస్ మెటీరియల్, చుడిదార్, టాప్స్‌పై 52 శాతం, జెంట్స్ రెడీమేడ్‌పై వన్ ప్లస్ వన్, వన్ ప్లస్ టు, రెండు జీన్స్ ప్యాంట్లు రూ.999, రెండు కాటన్ జీన్స్ ప్యాంట్లు రూ.899, 3 షర్ట్స్ రూ.799, 5 టీషర్ట్స్ రూ.699లకు మాత్రమే లభిస్తున్నట్లు తెలిపారు. 3 టాప్స్ రూ.899, 2 చుడిదార్లు రూ.1799, డ్రెస్ మెటీరియల్స్ రూ.999కే లభిస్తాయన్నారు. బాబా సూట్స్, ఫ్రాక్స్, గాగ్రాస్‌పై 50 శాతం డిస్కౌంట్ ఉందన్నారు. ఆఫర్‌తో పాటు జూలై 3న అదృష్టమే అదృష్టం పేరుతో చందన బ్రదర్స్ కొత్త ఆఫర్‌తో మన ముందుకు వచ్చిందని, బంగారు కొనుగోలు పై స్క్రాచ్ కార్డు ఉందని, ఈ స్క్రాచ్ కార్డ్‌లో బంగారు ఆభరణాలపై గ్రాముకి రూ. 250 వరకు తగ్గింపు లభిసుందని తెలిపారు. ఈ అవకాశం జూలై 3 నుండి కొద్ది రోజులు మాత్రమేనని, గోల్డ్ కాయిన్స్, స్కీమ్ కార్డు ద్వారా కొనుగోలుపై ఆఫర్ వర్తించదన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు.



ఆదర్శమూర్తులు ఆదిమూలపు శామ్యూల్ జార్జ్, థెరీసమ్మ

- మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఆదిమూలపు సురేష్
- మైపర్ కాలేజీలో ఆదిమూలపు శామ్యూల్ జార్జ్, థెరీసమ్మల విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జార్జ్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ ఆదిమూలపు శామ్యూల్ జార్జ్, థెరీసమ్మ దంపతులు అందరికీ ఆదర్శమని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కొనియాడారు. చెరుకూరి థెరీసమ్మ 87వ జయంతి వేడుకలను పురస్కరించుకొని కర్నూలు నగరంలోని మైపర్ కాలేజీ ఆవరణలో శామ్యూల్ జార్జ్, థెరీసమ్మల విగ్రహాలను మంత్రులు రాజేంద్రనాథ్‌రెడ్డి, ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. అనంతరం మైపర్ ఫార్మసీ కాలేజీ డైరెక్టర్, వైసిపి వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలపు సతీష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రులు మాట్లాడారు. చుట్టూ ఎన్నో రకాల సౌకర్యాలు ఉన్నా, వాటి వైపు కనీసం కన్నెత్తి కూడా చూడకుండా.. ఎన్నో రకాల కార్యాలను అలుపెరగకుండా, అలవోకగా చేస్తూ, సంతోషానికి సంబరపడకుండా, సాయం చేస్తూ ఓ సగటు మనిషిలా జీవిస్తోన్న వారిని స్థితప్రజ్ఞులు అంటారని తెలిపారు. అలాంటి కోవకు చెందిన మానవతామూర్తులు ఆదిమూలపు శామ్యూల్ జార్జ్, థెరీసమ్మలు అని కొని యాడారు. జార్జి గ్రూప్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి ఎందరికో విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తులన్నారు. సంపాదన కంటే చదువు గొప్పతనాన్ని గుర్తించి బలహీన వర్గాలను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది రాయలసీమలో బిఇడి కాలేజీతో మొదటి అడుగు వేసి దక్షిణాది రాష్ట్రాలలో విద్యావ్యాప్తికి దోహదపడ్డారన్నారు. ఉన్నత, వృత్తి విద్యా సంస్థలైన ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీలు స్థాపించిన కర్నూలు నగరంలో ఇవాళ ఆ ఆదర్శమూర్తుల విగ్రహాలు ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాని కొన్ని ప్రతికలు తప్పుడు వార్తలు రాయడం బాధాకరంగా ఉందన్నారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, కుడా ఛైర్మెన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, 17వ వార్డు కార్పొరేటర్ పద్మాలత, పూర్వ విద్యార్థులు, మైపర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్



భారత జట్టుకు ఎంపికైన శివకుమార్‌ను అభినందిస్తున్న కలెక్టర్ సృజన

భారత సెపక్ తక్రా జట్టుకు శివకుమార్

ప్రజాశక్తి - కర్నూలు స్పోర్ట్స్

ప్రపంచ సెపక్ తక్రా కింగ్స్ కప్ పోటీలకు కర్నూలు జిల్లాకు చెందిన సి.శివకుమార్ భారత జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో భారత జట్టుకు ఎంపికైన సి.శివ కుమార్‌ను శాలువా కప్పి బొకే అందజేసి అభినందించి సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8 నుండి 16 వరకు థాయిలాండ్ దేశంలోని నాకోన్ రచ్చసిమ నగరంలో జరిగే 36వ ప్రపంచ సెపక్ తక్రా కింగ్స్‌కప్ పోటీలకు రాష్ట్రం తరపున భారత జట్టులో పాల్గొనడం అభినందనీయమన్నారు. అంతర్జాతీయ పోటీల్లో ఎపి రాష్ట్ర ఖ్యాతిని నిలపాలని కోరారు. రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ వరల్డ్ కప్ అనంతరం 45 రోజులపాటు బ్యాంకాక్‌లో జరిగే శిక్షణా శిబిరానికి శివకుమార్ ఎంపికయ్యారని, ఈ శిక్షణ శిబిరం అనంతరం శివకుమార్ ఏషియన్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. శివకుమార్ సుమారు 4 జాతీయ శిక్షణ శిబిరాలకు హాజరయ్యారని, నైపుణ్యాన్ని గుర్తించిన సెలెక్టర్స్ భారత జట్టులో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశాన్ని కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సిఇఒ రమణ, జాతీయ క్రీడాకారుడు మధు తదితరులు పాల్గొన్నారు.

సి.బెళగల్ మండలంలో అవీ.. ఇవీ...

ప్రజాశక్తి - సి బెళగల్

సి.బెళగల్ మండలంలో శనివారం పలు కార్యక్రమాలు జరిగాయి. వాటి గురించి క్లుప్తంగా...

- మండలంలో గతేడాది ఖరీఫ్ బీమా కింద 20 వేల 875 ఎకరాలకు 9195 రైతులకు గాను రూ.9 కోట్ల 10 లక్షలు ఖాతాలలో జమైనట్లు ఏఓ మల్లేష్ కుమార్ పేర్కొన్నారు.
- తిమ్మందొడ్డిలో గడపగడపలో ఇచ్చిన వినతి మేరకు రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం శరవేగంగా సాగుతోంది. శనివారం ఎంపీడీఓ రాముడు, ఏఈ గంగరాజు, సిబ్బంది నిఖిల్‌లు సీసీ రోడ్డు పనులను తనిఖీ చేశారు. నాణ్యతగా చేపట్టాలని గుత్తేదారులకు సూచించారు.
- నేటి నుండి ప్రభుత్వం సురక్ష కింద సర్వే ప్రారంభం చేస్తున్నట్లు ఎంపీడీఓ రాముడు పేర్కొన్నారు. నేడు చింతమానుపల్లి, పలుకుదొడ్డి గ్రామాల్లో రెండు బృందాలుగా ప్రజలతో మమేకం కానున్నట్లు తెలిపారు.
- ఈ నెల 10లోపు రీ సర్వే పూర్తి చేయాలని తహసీల్దార్ శేషఫణి శనివారం సర్వేయర్ల, వీఆర్వోల సమీక్షలో పేర్కొన్నారు.

'కోటేకల్'లో మేకల మందపై చిరుత దాడి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్


మేక కళేబరాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మండలంలోని కోటేకల్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున మేకల మందపై చిరుత పులి దాడి చేసింది. ఈ దాడిలో ఒక మేక మృతి చెందింది. మరో మేకకు గాయాలయ్యాయి. మేకల మందపై దాడి జరిగిన సంఘటనను అటవీ శాఖాధికారులు వెటర్నరీ డాక్టర్లు పరిశీలించి మేక కళేబరానికి పంచనామా నిర్వహించారు. వైల్డ్ అనిమల్ దాడిలో మృతి చెందిందని డాక్టర్లు గుర్తించినట్లు ఫారెస్ట్ అధికారి అనురాధ తెలిపారు.

భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు : రెండేళ్ల నుంచి చిరుత పులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులకు తెలిపినా అటవీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కోటేకల్ గ్రామస్తులు తెలిపారు. ఏ చలనమూ లేకుండా మేకలు, గొర్రెలు, పశువులు బలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా ఉలిగయ్య పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - కోసిగి రూరల్


కేక్ కట్ చేస్తున్న నాయకులు

కోసిగిలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవి ఆలయ ఆవరణలో టిడిపి కౌతాళం మండల అధ్యక్షులు గోతులదొడ్డి ఉలిగయ్య పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి టౌన్ ప్రెసిడెంట్ చింతలగేని నర్సారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉలిగయ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలోనే కొనసాగుతూ పార్టీ ప్రతిష్టతకు పాటుపడుతున్న ఉలిగయ్య కార్యకర్తలను ఆదుకుంటున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో నియోజకవర్గంలో బీసీలకు టిడిపి టికెట్ కేటాయించడం ఖాయమని, టిడిపి విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపిటిసి జుమ్మాలదిన్నె హనుమంతు, ఎస్సీ సెల్ సొట్టయ్య, పోతుల తిక్కన్న, పోతుల వీరారెడ్డి, పోతుల నాగరాజు, పులుసు శివన్న, జొల్లు కోసిగయ్య, కొల్లుమెట్టి కోసిగయ్య, కొండగేని నరసన్న, గాళ్లం ఈరేష్, గాళ్లం నారాయణ, మోరగేరి ఎర్రన్న, మోరగేరి బంగారయ్య, జమ్మాలదిన్నె ఈరన్న, ఐరన్‌గల్ నాగప్ప, ఐరన్‌గల్ వీరేష్, కిందిగేరి గోవిందు, జంగాల అంపయ్య, నేలకోసిగి నరసన్న, గవిగట్టు గ్యాంగ్ లీడర్, దుర్నిగేని వీరేష్, చింతకుంట జై బాలయ్య, చింతల గేని మారెప్ప, దుబ్బ నరసన్న, భూగోని వీరయ్య, పరసయ్య గారి దుబ్బన్న, పెంటికంటే ఆంజనేయ, పల్లిపాడు వీరేష్, హరిజన అరవిందు, గుడికల్ తిమ్మప్ప, నాగన్న గారి తిప్పయ్య, హరిజన పరుశప్ప, బాలరాజు, కొరివి హనుమప్ప, కొరివి తిక్కారెడ్డి, కొరివి రామిరెడ్డి, కమాల్‌దొడ్డి వీరస్వామి, వడ్డే ఈరన్న పాల్గొన్నారు.

ఆదర్శం.. బీసీ.రాయ్...

- ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


మాట్లాడుతున్న వైద్యులు మల్లికార్జున

డాక్టర్ బీసీ.రాయ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మల్లికార్జున ఆర్థోపెడిక్ హాస్పిటల్ వైద్యులు సి.మల్లికార్జున కోరారు. శనివారం గూడూరు రహదారిలోని దేవి పాలిక్లినిక్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీ.రాయ్ వైద్యులుగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని పేదలకు సేవలు అందించాలన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చిందన్నారు. సామాజిక వైద్యుల సంఘం అధ్యక్షులు జాలవాడి శ్రీనివాసులు, యాపిల్ ల్యాబ్ నిర్వాహకులు బీరప్ప, హాస్పిటల్ మేనేజర్ నరసింహులు, బీసీ నేత కామలే గణేష్ పాల్గొన్నారు.

ప్రజాసేవకే అంకితం కావాలి : ఎంపిపి

ప్రజాశక్తి - కౌతాళం


పావనికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, అధికారులు

వైద్యులు ప్రజా సేవకే అంకితం కావాలని ఎంపిపి అమ్రేష్, ఎంపిడిఒ సుబ్బరాజు, సర్పంచి పాల్‌దినకరన్ కోరారు. శనివారం డాక్టర్స్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి మండల వైద్యులు డాక్టర్ పావనికి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి సేవలు అందుతున్నాయో, మందులు సిబ్బంది, తదితర అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, వడ్డే రామన్న, అబ్దుల్ సమద్ పాల్గొన్నారు.

'చిలుకలడోన'లో సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని చిలుకలడోన గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి హెచ్.జయరాజు డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో నిర్వహించిన 'జగనన్న సురక్ష'లో తహశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, నీటి కోసం ఊరు బయట ఉన్న కుంట దగ్గర కొత్తగా ఎస్ఎస్ ట్యాంకును ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రాలయం నుంచి చిలుకలడోన ఎన్ఎపి నీటి పాత పైపు లైన్‌ను తీసివేసి కొత్త పైపులైన్ వేయాలని తెలిపారు. ఎస్సీ, బీసీ కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, డ్రెయినేజీలను క్రమబద్ధీకరించాలని కోరారు. ఎస్సీ కాలనీలో ఇళ్లపై వెళ్లే విద్యుత్ తీగలను తొలగించాలని, గ్రామంలో కొనసాగుతున్న నాడు–నేడు పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇంటి స్థలాలివ్వాలని కోరారు. కుంగిపోయిన విద్యుత్ స్తంభాలు సరిజేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులను నియమించాలి : డివైఎఫ్ఐ

ఆదోని : పట్టణంలోని 37వ వార్డు పర్వతాపురం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో ఉపాధ్యాయులను నియమించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని డివైఎఫ్ఐ నాయకులు వెంకటేష్ తెలిపారు. శనివారం ఎంఇఒ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్కూల్‌లో దాదాపు 170 మంది విద్యార్థులు ఉన్నారని, ఉపాధ్యాయులు ఇద్దరే ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు సరిపడినంత విద్య అందించలేక పోతున్నారన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. రామానాయుడు, ముని ఉన్నారు.

ఉచిత కంటి అపరేషన్లు

ఆదోని : షా మానాజీ ప్రేమ్‌చంద్ ట్రస్ట్ సహకారంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రెండో విడత కంటి ఆపరేషన్లు డాక్టర్ రాఘవేంద్ర రావు విజయవంతంగా చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సోమశేఖర్ రెడ్డి, వినోద్ జైన్ తెలిపారు. సామాజిక సేవలో రోటరీ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఆపరేషన్లు చేపడతామని తెలిపారు. కోశాధికారి విట్టా రాజేష్, సభ్యులు రాంప్రసాద్, జీవన్ సింగ్, భరత్ షా, కొల్లి నితిన్, ఉమేష్, శేషయ్య, పద్మనాభయ్య పాల్గొన్నారు.

తప్పుల తడకగా పంటల బీమా జాబితా

- ప్రతి ఎకరాకూ రూ.15 వేల బీమా ఇవ్వాల్సిందే - ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి- దేవనకొండ


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

గత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన పంటల బీమా జాబితా తప్పుల తడకగా, అస్తవ్యస్తంగా ఉందని ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. దీనిని వెంటనే సవరించి గత ఖరీఫ్‌లో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.15 వేల పంటల బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం మండల కమిటీ సభ్యులు, రైతుసంఘం మండల కార్యదర్శి సూరి సంజన తండ్రి కతాల్ అనారోగ్యంతో మృతి చెందారు. ప్రభాకర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాంజనేయులు, పిఎస్.రాధాకృష్ణ, జిల్లా నాయకులు బి.వీరశేఖర్ కోటకొండ గ్రామానికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. మండలంలోని కోటకొండ, ఈదుల దేవరబండ గ్రామాల రైతులతో వారు మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల్లో తీవ్రంగా నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన పంటల బీమా జాబితా రైతులకు ఏమాత్రమూ ఉపయోగపడని పద్ధతిలో ఉందని తెలిపారు. కేవలం మొక్కుబడిగా ఇన్సూరెన్స్ కంపెనీలు, ప్రభుత్వం పంటల బీమాను విడుదల చేసి చేతులు దులుపుకున్నాయని విమర్శించారు. మండలంలోని రెండెకరాలకు పైగా ఉన్న రైతుకు రూ.300 మాత్రమే ఇన్సూరెన్స్ వర్తించిందని, ఇలాంటివి అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా చాలా మండలాల్లో వివిధ పంటలకు పంటల బీమా అమలు కాలేదన్నారు. దేవనకొండ, గోనెగండ్ల, గూడూరు, మద్దికెర, ఓర్వకల్లు మండలాల్లో పత్తి పంటకు పంటల బీమా రాలేదని తెలిపారు. ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో విస్తారంగా పండే టమోటా పంటకు కూడా బీమా అమలు కాలేదని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నా పంటల బీమా వర్తింపజేయకుంటే రైతు మనుగడ కష్టమవుతుందని చెప్పారు. ఇప్పటికే వ్యవసాయం భారమై రైతులంతా కూలీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర లేదని, పెరుగుతున్న విత్తనాలు, మందులు, ఎరువులు ధరలను, కల్తీ విత్తనాలు, ఎరువులు, అధిక పెట్టుబడులతో వ్యవసాయ రంగం నానాటికీ కుదేలవుతోందని తెలిపారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు చేతులెత్తేస్తున్నాయని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. పశ్చిమ ప్రాంతంలోని సాగునీటి ప్రధాన వనరులైన హంద్రీనీవా, వేదవతి, గురురాఘవేంద్ర, ఆర్‌డిఎస్ కుడికాలువ, గుండ్రేవుల తదితర ప్రాజెక్టులను ప్రభుత్వం అటకెక్కించిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడాలని, రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకంపై పునరాలోచించి ప్రతి ఎకరాకూ రూ.15 వేల పంటల బీమా వర్తింపజేయాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, అధ్యక్షులు రాఘవేంద్ర, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, డివైఎఫ్ఐ మండల నాయకులు కె.శ్రీనివాసులు, కోటకొండ ఓంకార్ పాల్గొన్నారు.


చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ హరీష్ కశ్యప్

ప్రజాశక్తి - ఆదోని

వర్షాకాలంలో వ్యాధులు సోకకుండా చిన్నారుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ బి.హరీష్ కశ్యప్ సూచించారు. శనివారం డాక్టర్స్ డే సందర్భంగా పట్టణంలోని ఎన్‌జిఒస్ కాలనీలోని భాష్యం–2 పాఠశాలలో విద్యార్థులకు ప్రిన్సిపల్ సదాశివ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడారు. జులైలో వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాచి వడబోసి, చల్లారిన నీటిని తాగాలని డాక్టర్ సూచించారు. ప్రధానోపాధ్యాయులు వాణి, విపి.అంజి, ఉపాధ్యాయులు కౌసర్, గీత, ప్రియాంక, పరశురాం పాల్గొన్నారు.

ప్రజా సేవకే అంకితం

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ప్రజల సేవకే తన జీవితం అంకితం చేశానని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ, ఫుడ్ కమిషన్ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ తెలిపారు. శనివారం అభిమానుల మధ్య ఆదోనిలోని స్వగృహంలో ఆమె పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. పలువురు పుష్పగుచ్ఛం అందజేసి, భారీ కేక్ కట్ చేసి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 2004లో తాను మొదటిగా ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి ఇప్పటివరకు నియోజకవర్గ ప్రజలు ఎంతో గాను ఆదరిస్తూ, అభినందిస్తున్నారని తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని తన తల్లిదండ్రులు చేత ప్రారంభించి ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటారు. భవిష్యత్తులో పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వేసవిలో ఎండలు తీవ్ర ప్రభావం చూపాయన్నారు. ఎండలను తట్టుకోవడానికి మొక్కలు నాటాలని కోరారు. ఆదోనిని హరిత పట్టణంగా తీర్చిదిద్దాలని తెలిపారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, కార్యకర్తలకు, తనను అభిమానిస్తున్న, ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరె భాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ దేవేంద్రప్ప, ఆదోని పెద్ద మసీదు కమిటీ ఛైర్మన్ సౌదీ రావూఫ్, ఎల్ఎల్‌సి కమిటీ మాజీ ఛైర్మన్ బసాపురం రామస్వామి, టిడిపి రాష్ట్ర కమిటీ సభ్యులు గుడిసె శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, మాజీ ఎంపిపి భర్త మురళీ, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, నాయకులు షేక్షావలీ, రాముడు, రామకృష్ణ, గోపాల్, మాధవ్, బాలస్వామి, అమరావతి స్కూల్ అధినేత రామకృష్ణ ఉన్నారు.


గుడిసె కృష్ణమ్మను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

'ఫిష్ ఆంధ్ర'తో రైతులకూ లాభం

- బనవాసిలో ఫిష్ ఆంధ్ర షాపును ప్రారంభించిన సెర్ఫ్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఇంతియాజ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రభుత్వం తలపెట్టిన 'ఫిష్ ఆంధ్ర'తో వినియోగదారులతోపాటు రైతులకు లాభం చేకూరుతుందని సెర్ఫ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎఎమ్‌డి.ఇంతియాజ్ తెలిపారు. శనివారం మండలంలోని బనవాసిలో 'ఫిష్ ఆంధ్ర' షాపు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఇంతియాజ్ హాజరయ్యారు. ఇంతియాజ్, వైసిపి సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు గొర్రెలు, కోళ్లు, నాటుకోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే ఇంటి ముందుకే రేషన్ బియ్యం, సరుకులను మొబైల్ వాహనాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఇకపై మొబైల్ వాహనాల ద్వారా ఫిష్ ఆంధ్ర పేరుతో చేపలు, రొయ్యలను కూడా ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 70 ఫిష్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. వైసిపి మండల కన్వీనర్ బిఆర్.బసిరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఇంతియాజ్

విఒఎలకు భద్రత కల్పించాలి : విఒఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి వైకెపి విఒఎల యూనియన్ జిల్లా అధ్యక్షులు బసవరాజు డిమాండ్ చేశారు. ఇంతియాజ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ... నిరంతరం మహిళలకు అందుబాటులో ఉండి సెర్ఫ్ నిర్వహించే ప్రతి పనిలో పాల్గొని విజయవంతం చేస్తున్నారని తెలిపారు. ఇన్ని చేస్తున్నా విఒఎలకు భద్రత లేదని, ప్రభుత్వం విఒఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జిల్లా కోశాధికారి పద్మావతి, గౌరవాధ్యక్షులు మద్దిలేటి, గౌరవ సలహాదారు రామలింగప్ప, ఉపాధ్యక్షులు రవికుమార్, సహాయ కార్యదర్శి విజయభాస్కర్, మిన్నెల్లా, తిక్కన్న పాల్గొన్నారు.


చంద్రబాబు మాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు తహతహలాడుతున్నారని, ఆయన మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం పట్టణంలోని శుక్రవారం పేటలో 'జగనన్న సురక్ష' ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యక్తిగత దూషణలు చేస్తూ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఆయన ఒక్క సీటు కూడా గెలవలేని పరిస్థితుల్లో ఉన్నారని దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఊడిగం చేసేందుకే పవన్ కల్యాణ్ వారాహి యాత్ర చేస్తున్నారని విమర్శించారు. సాధ్యంకాని హామీలతో కర్ణాటకలో పరిస్థితి ఎలా ఉందో ప్రజలు గ్రహించాలన్నారు. వారి మేనిఫెస్టోను చంద్రబాబు కాపీ కొట్టి ప్రజలపై రుద్ది వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 40, 3, 9వ వార్డుల్లోని సచివాలయాల్లో డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, బర్త్ సర్టిఫికెట్లు, క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు ఇంటి దగ్గరకు వచ్చే విధంగా 'జగనన్న సురక్ష' ద్వారా చేస్తున్నారని తెలిపారు. వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ఎక్కడా ఇబ్బంది లేకుండా పని చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సహకరించకపోయినా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా 2024లో మళ్లీ వైసిపి అధికారంలో రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ ఛైర్మన్ శాంత, కమిషనర్ రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ నాగభూషణం రెడ్డి, కౌన్సిలర్లు ఇందు, ఫయాజ్ అహ్మద్, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, నాగరాజు, దుర్గప్ప, దేవా, సింహం నాగేంద్ర, మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, మెప్మా ఆఫీసర్ వీరారెడ్డి, వన్ టౌన్ సిఐ విక్రమ్ సింహా, ఎస్ఐ చంద్ర ఉన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని మదిరే గ్రామంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, సర్పంచి నారాయణ, మండల ప్రత్యేకాధికారి సుబ్రమణ్యం, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపిడిఒ గీతావాణి, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నాగమల్లయ్య, ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డి నాగరాజ్, ఎపిఒ చంద్రశేఖర్, ఎపిఎం జనార్ధన, విద్యుత్ ఎఇ చెన్నయ్య, అధికారి తిక్కన్న, ఎఒ అశోక్ కుమార్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, మదిరె మాజీ సర్పంచి చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజ్, ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి పాల్గొన్నారు. **నందవరం** మండలంలోని మాచాపురం గ్రామ సచివాలయంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ జె.శివారెడ్డి గౌడ్, ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి, తహశీల్దార్ నిత్యానంద రాజు, ఎంపిడిఒ దశరథ రామయ్య, డిటి రఘువీరా, ఎస్ఐ తిమ్మయ్య, సర్పంచి కిష్టప్ప పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని నదీచాగి, గుడికంబాలి గ్రామాల్లో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి అమ్రేష్, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, రామన్న గౌడ్, ట్రెయినీ సబ్ కలెక్టర్ రమాకాంత్ రెడ్డి, ఎంపిడిఒ సుబ్బరాజు మాట్లాడారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఆదాయ కుల, జనన, మరణ ధ్రువీకరణ పత్రం కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సి ఉండేదన్నారు. వైసిపి నాయకులు బసవ ప్రభు, ఎంపిటిసి లింగన్న గౌడ్, సర్పంచి సిద్ధేష్, బసప్ప గౌడ్ పాల్గొన్నారు. **హాలహార్వి** మండలంలోని హర్ధ గేరి, గూళ్యం తదితర గ్రామ సచివాలయాల పరిధిలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ భీమప్ప చౌదరి, ఎంపిడిఒ ఆంథోని, తహశీల్దార్ మల్లికార్జున, ఎఒ శివశంకర్ పాల్గొన్నారు. **కోసిగి (రూరల్)** సచివాలయం–1, దొడ్డిబెళగల్ గ్రామ సచివాలయా ల్లో జగనన్న సురక్ష నిర్వహించారు. వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో కోసిగి సచివాలయం–1, తహశీల్దార్ రుద్రగౌడ్ నేతృత్వంలో దొడ్డిబెళగల్ గ్రామ సచివాలయంలో 'జగనన్న సురక్ష' నిర్వహించినట్లు తెలిపారు. ఎస్ఐ రాజారెడ్డి, ఇఒఆర్‌డి అరుణ్ రషీద్, ఆర్ఐ శ్రీరాములు, ఎంపిపి ఈరన్న, మండల కన్వీనర్ బెట్టనగౌడ్, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు మహాంతేష్ స్వామి, నాడిగేని నాగరాజు, మాణిక్యరాజు, మంగమ్మ, బుళ్లి నరసింహులు, దొడ్డి బెళగల్ సర్పంచి పద్మమ్మ, దొడ్డి నర్సన్న, వీరన్న గౌడ్, రవిగౌడ్, ఉరుకుందప్ప, మల్లికార్జున గౌడ్, బజారి పాల్గొన్నారు. **గోనెగండ్ల** మండలంలోని పుట్టపాశం, వెముగోడు గ్రామాల్లోని గ్రామ సచివాలయాల వద్ద 'జగనన్న సురక్ష'ను లాంఛనంగా ప్రారంభించారు. మండల అధికారులు రెండు బృందాలుగా విడిపోయి మొదటిరోజు రెండు గ్రామాల్లో క్యాంపులు నిర్వహించారు. వెముగోడు గ్రామంలో వారం రోజుల నుంచి మొత్తం 1700 దరఖాస్తులు చేసుకోగా వాటికి సంబంధించి 750 మందికి పత్రాలను అందజేశామని, పుట్టపాశం గ్రామంలో 300 మంది వివిధ రకాల సేవలకు దరఖాస్తు చేసుకోగా 300 మందికి ఆయా సేవలకు సంబంధించిన పత్రాలను అందజేసినట్లు ఎంపిడిఒ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాబు భాస్కర్ తెలిపారు. గోనెగండ్ల మండల ప్రత్యేకాధికారి, వ్యవసాయ శాఖ జిల్లా జెడిఎ వరలక్ష్మి, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ నగేష్, ఎమ్మిగనూరు ఎడిఎ మహ్మద్ ఖాద్రీ, ఎఒ హేమలత పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలం రామదుర్గం, నగరడోనా గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు రోహిణి, మల్లమ్మ, పంచాయతీ కార్యదర్శులు సిసింద్రీ, నాగభూషణం ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. నగరడోనా గ్రామంలో ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్ హాజరయ్యారు. రామదుర్గంలో ఎంపిడిఒ సివి.కొండయ్య నిర్వహించారు. ఓ కుటుంబ సభ్యురాలికి ఫ్యామిలీ సర్టిఫికెట్‌ను మంజూరు చేసి అందజేశారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇఒఆర్‌డి సంజన్న, విఆర్‌ఒలు మల్లికార్జున, కిష్టప్ప, హౌసింగ్ అధికారి భవ్య, వైసిపి నాయకులు వీరప్ప, నాగేంద్ర పాల్గొన్నారు. **ఆస్పరి** సచివాలయం–1 దగ్గర తహశీల్దార్ కుమారస్వామి అధ్యక్షతన 'జగనన్న సురక్ష' నిర్వహించారు. సర్పంచి రాధమ్మ, కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన, మండల కన్వీనర్ పెద్దయ్య, వైస్ సర్పంచి వెంకటేశ్వరమ్మ, సిఇఒ అశోక్, ఇఒఆర్‌డి నరసింహా రెడ్డి, విఆర్‌ఒ హరికృష్ణ నాయక్, వైసిపి నాయకులు తిమ్మప్ప, ప్రకాష్ పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని చిలుకలడోన గ్రామంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు సచివాలయం–1, 2 పరిధిలోని ప్రజలతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎంపిడిఒ మణిమంజరి, ఎస్ఐ వేణు గోపాల్ రాజు పాల్గొన్నారు.


ఆదోనిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి


నందవరంలో పత్రాలను అందజేస్తున్న నాయకులు


కౌతాళంలో పత్రాలను అందజేస్తున్న నాయకులు


గోనెగండ్లలో పత్రాలను అందజేస్తున్న నాయకులు

'జగనన్న సురక్ష'తో ప్రజా సమస్యలు పరిష్కారం : వైసిపి

ప్రజాశక్తి - దేవనకొండ

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'జగనన్న సురక్ష'తో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వైసిపి మండల సీనియర్ నాయకులు తెర్నేకల్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. 'జగనన్న సురక్ష'పై ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ బ్యానర్ల రూపంలో ప్రచారం చేసినట్లు చెప్పారు. ఓవైపు సంక్షేమం, మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతో ప్రజల గడప వద్దకే అన్ని రకాల సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతేడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో పంట పెట్టుబడులకు రైతు భరోసా, ఉచిత పంటల బీమా ద్వారా పరిహారం అందించిన వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం వైసిపి పెద్దల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



'గడపగడపకు'లో సమస్యల వెల్లువ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని మదిరె గ్రామంలో శనివారం చేపట్టిన 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తాయి. గ్రామంలో ఇంటి పట్టాలు, స్థలాలు అందలేదని, మరి ముఖ్యంగా గ్రామంలో తాగునీరు కూడా అందించలేని స్థితిలో అధికారులు ఉన్నారని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి గ్రామస్తులు విన్నవించారు. తన పేరు మీద రెండుసార్లు ఇంటి స్థలాలు వచ్చినప్పటికీ, గ్రామంలో రాజకీయ నాయకుల మాట విని తన పేరును అధికారులు తొలగించారని గ్రామానికి చెందిన కరణం సులోచన తెలిపారు. ఇప్పుడేమో తనను ఇంటి స్థలం లబ్ధిదారులుగా చూపిస్తూ పత్రాలు అందించారని ఆమె వాపోయారు. మండల రెవెన్యూ అధికారులు స్పందించి తనకు ఇంటి స్థలం చూపించాలని కోరారు. గ్రామానికి చెందిన పరశురాముడు మృతి చెందడంతో వైఎస్ఆర్ బీమా రూ.లక్షను పరశురాముడు భార్య హనుమంతమ్మకు ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అందించారు. **ఎమ్మిగనూరు :** వైసిపి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని కడిమెట్ల గ్రామ పంచాయతీ ఎర్రకోట గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

- నాణ్యమైన భోజనమందించకపోతే ఏజెన్సీపై చర్యలు
- ఉపాధ్యాయులను నియమిస్తాం
- డిఇఒ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్యాంపాల్

ప్రజాశక్తి - హోళగుంద

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించకపోతే వంట ఏజెన్సీపై చర్యలు తీసుకుంటామని, కొరత ఉన్న ఉపాధ్యాయులను నియమిస్తామని జిల్లా డిఇఒ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్యాంపాల్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల వంట ఏజెన్సీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం మెసేజ్ ద్వారా తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంద మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టలేదని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి జరిగిన సంఘటన కలెక్టర్‌కు మెసేజ్ ద్వారా తెలియజేశారు. స్పందించిన కలెక్టర్ విచారణకు ఆదేశించగా శ్యాంపాల్ శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అక్కడ సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సమస్యలు ఉన్నట్లు కూడా గుర్తించారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. సంబంధిత వంట ఏజెన్సీ, ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేస్తామన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న శ్యాంపాల్

మహారాజశ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్. నెం.467/2021

పి. రమేష్ కుమార్ ...వాది

-ఎదురి -

వి. శేషగిరిరావు తండ్రి వి. సుబ్బారాయుడు,
ఇంటి. నెంబర్. 51/15–ఎ –33,
బాబాబృందావన్ నగర్, కర్నూలు. ... ప్రతివాది

పై నెంబర్ దావాలో వాది ప్రతివాది నుండి దావ మొత్తము రూ. 1,59,533/– ముందు వడ్డీ, కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఎలాంటి ఆక్షేపణ ఉన్నచో పై కోర్టు ఎదుట 6–07–2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున పై దావాను విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 6–7–2023

హెచ్. కె. జలంధర్ రావు,
డి. మహమ్మద్ రఫీ,
జి. గోపాలకృష్ణయ్య
పి. సత్యనారాయణరెడ్డి
వాది పరం న్యాయవాదులు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.725/2022

యస్.నబిరసూల్ ... వాది

-వర్సెస్-

వై. జానకిరామ్ ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

వై. జానకిరామ్ తండ్రి వై.నారాయణ,
ఇంటి.నెం.51–1028–ఎ–6–2,
సీతారాంనగర్,కర్నూలు సిటి,
ప్రస్తుత నివాసం.ఇంటి.నెం.177,
వీధి నెం.310,విష్ణు టౌన్‌షిప్ (వి.టి.యస్),
యస్.ఎ.పి.క్యాంపు, కర్నూలు సిటి.
మొబైల్ నెం.9381715636.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ. 4,80,000/–, ఇందుపైన ముందు వడ్డీ, కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన నీకు కోర్టు నుండి పలుమార్లు సమన్లు పంపినను మీకు చేరనందున కోర్టువారు ఈ పత్రిక ద్వా రా సమన్లు తెలుపమని ఉత్తర్వులు జారిచేశారు. కావున ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 03–8–2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 03–8–2023 **ఎ.లక్ష్మి సరస్వతి**
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

దేవస్థానం పూజారి మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని పసుపల గ్రామానికి చెందిన శ్రీ గుండం మల్లికార్జున స్వామి దేవస్థాన పూజారి గంగాధరయ్య శాస్త్రీ (64) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా గంగాధరయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బీసీ ఇందిరా వెంట టిడిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, టిడిపి బీసీ సెల్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, నాయకులు బాల నాయుడు, షేక్షావలి, కామేష్ తదితరులు ఉన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - మహానంది : మండల వ్యాప్తంగా వృద్ధాప్య పెన్షన్ కానుకను శనివారం వేకువజామున నుంచే గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. మేజర్ గ్రామపంచాయతీ గాజులపల్లె గ్రామ పరిధిలోని బసాపురంలో షేక్ మాబు షరీఫ్ అనారోగ్యంతో నంద్యాల ప్రభుత్వా సుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారి వద్దకే వెళ్ళి వాలంటీర్లు షేక్ గౌస్, మానికింది సాలు ఈశ్వర య్యలు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా తన కోసం వచ్చి పింఛన్ అందించిన వాలంటీర్లకు అభినందనలు తెలియజేశారు.

విరమణ ఉద్యోగికి సహజం

ప్రజాశక్తి - చాగలమర్రి : ఉద్యోగంలో చేరి విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి పదవి విరమణ అనేది సహజమని విద్యుత్ ఏడిఈ సుబ్రమాణ్యం అన్నారు. శనివారం చాగల మర్రిలోని విద్యుత్ సబ్ స్టేషన్లో లైన్‌మెన్‌గా విధులు నిర్వహించి జూన్ 30 నాడు పదవి విర మణ చేసిన రమణారెడ్డికి ఆత్మీయ వీడ్కోలు సమా వేశాన్ని కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు. ఏడిఈ మాట్లాడుతూ విధినిర్వహణలో రమణారెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంత రం ఏడిఈ సుబ్రమాణ్యం,ఏఈలు షాజహాను, గుర్రప్ప, రాఘవేంద్రారెడ్డిలు పదవీ విరమణ చేసిన రమణారెడ్డి దంపతులను శాలువలు, పూలమాలల తో ఘనంగా సన్మానించారు. అలాగే సిబ్బందినీ సన్మానించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలతాదేవి శనివారం తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు డిగ్రీలో ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభించినట్లు తెలిపారు. బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిష్ణాతులైన ప్రభుత్వ అధ్యాపకుల చేత బిఎ, బీకాం (కంప్యూటర్స్) కోర్సులు, బిఎస్సి కోర్సులు ఇంగ్లీష్ మీడియం లో ఉన్నయని వెంటనే కళాశాలకు విచ్చేసి, తమ పేర్లను నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని చిన్నబోధనం సమీపంలో రహదారి క్రాస్ వద్ద ఆళ్లగడ్డ ఐడీఎస్ ప్రైవేటు పాఠశాల బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఆళ్లగడ్డ మండలంలోని మిట్టపల్లె గ్రామానికి చెందిన ఓబులేసు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మిట్టపల్లె గ్రామానికి చెందిన ఓబులేసు మరో వ్యక్తి ద్విచక్రవాహనంపై మండలంలోని నేలంపాడుకు వెళుతుండగా ఆళ్లగడ్డ వైపు నుంచి వస్తున్న ప్రైవేటు స్కూల్ బస్సు ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనంలోని ఓబులేసు తీవ్రంగా గాయపడ్డారు. ఆళ్లగడ్డ 108 వాహనంలో క్షతగాత్రున్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పత్తికొండ

పత్తికొండ మండలంలో అర్హత ఉండి సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందించేందుకే జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తున్నట్లు పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం పత్తికొండ మండలం హొసూరు గ్రామంలో జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో 520 లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కవిత, డిప్యూటీ కలెక్టర్ మనోజ్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ విష్ణు ప్రసాద్, విఆర్ఒ తిమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి మునిస్వామి, వైసిపి నాయకులు బనగాని శ్రీనివాసులు మోహన్ కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మండల కన్వీనర్ కారం నాగరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **క్రిష్ణగిరి :** మండలంలోని కంబాలపాడు గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల అధ్యక్షులు డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎంపీడీవో విశ్వ మోహన్, అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లు, పిఆర్ ఏఈ అబ్దుల్ వహీద్, వెలుగు ఏపీఎం మహేష్, క్రిష్ణగిరి సింగిల్ విండో చైర్మన్ కంబాలపాడు బ్రహ్మానందరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు మహేంద్ర, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. **సి.బెళగల్ :** మండలంలోని సంగాల గ్రామంలో కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. 11 రకాల పథకాల పని తీరుపై అవగాహన కల్పించి సురక్ష కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. అనంతరం ఆయా పథకాల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఒ రాముడు, తహసీల్దార్ శేషఫణి, ఆర్ఐ కృష్ణమూర్తి, ఎస్సై పీరయ్య, సర్పంచులు హనుమంతు, సూరి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు. **తుగ్గలి :** వైసీపీ ప్రభుత్వం కేవలం ప్రజల కోసమే పని చేస్తుందని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మండలంలోని కడమకుంట్ల గ్రామంలో జగనన్న సురక్ష పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నాయకులు ఉటకంటి అమర్ నాథ్ రెడ్డి, రమేష్, సర్పంచు మస్తాన్ బి, ఎంపీటీసీ ఆవుల ఆదిలక్ష్మి, తహసీల్దార్ రవి, ఏఓ పవన్ కుమార్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టీఎండ్ హుస్సేని, నాయకులు రామచంద్ర రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, రాతన మోహన్ రెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి, నాగేష్ యాదవ్, హనుమంతు, హనుమంత రెడ్డి, వైస్ ఎంపీపీ ఎర్ర నాగప్ప, గుంత రఘు, కార్యదర్శులు గోపాల్ శివ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **కర్నూలు క్రైమ్ :** కర్నూలు నగరంలోని 17వ వార్డ్ జోహరాపురం మారెమ్మ గుడి వద్ద 40వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వార్డు కార్పొరేటర్ కైప పద్మలత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలకు అవసరమైన వివిధ సర్టిఫికెట్లను సచివాలయం ద్వారా మంజూరైన సందర్భంగా వాటిని దరఖాస్తుదారులకు అందజేశారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. **కర్నూలు కార్పొరేషన్ :** కర్నూలు మండలం మామిదాలపాడు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపులో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భార్గవ్ తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందేందుకు అధికారులు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.


క్రిష్ణగిరి : ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న మండల అధ్యక్షుడు


పత్తికొండ : ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి


సి.బెళగల్ : ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్


కర్నూలు : ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కైప పద్మలత


కర్నూలు : మాట్లాడుతున్న కర్నూలు కమిషనర్

జిల్లా సమగ్రాభివృద్ధికి

26 నుండి 30 వరకు పాదయాత్ర

- జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - గూడూరు

కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ఈ నెల 26 నుండి 30 వరకు సిపిఎం ఆధ్వర్యంలో ఆదోని నుండి కర్నూల్ వరకు పాదయాత్రను చేపడుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి నారాయణ తెలిపారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు జిల్లాలో సాగునీరు ప్రాజెక్టులను చేపట్టాలని, గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని, రోడ్ల నిర్మాణం చేపట్టాలని నిర్వహిస్తున్న పాదయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కోడుమూరు నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం ఈ పాదయాత్రలో నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సి.బెళగల్ మండలం గుండ్రేవుల రిజర్వాయర్‌ను నిర్మిస్తే నియోజకవర్గంలో ప్రజలకు, రైతులకు సాగు, తాగునీరు అందించవచ్చని అన్నారు. పులకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి కోడుమూరు మండలంలోని రైతులకు సాగునీరు అందించాలని, సి.బెళగల్‌లో ఉన్న చెరువును రిజర్వాయర్‌గా నిర్మించి రైతులకు సాగు నీరు అందించాలన్నారు. గూడూరు-కోడుమూరు రహదారి, సి.బెళగల్ మండలంలో తిమ్మందొడ్డి నుండి కొత్తకోట వరకు ఉన్న రహదారిని, కర్నూలు మండలం రేమట, గార్గేయపురంలో, నియోజకవర్గంలో గ్రామాలలో అధ్వానంగా ఉన్న రహదారులు వెంటనే నిర్మించాలన్నారు. గొందిపర్ల నుండి కర్నూలుకు హంద్రీ నందిపై బ్రిడ్జిని నిర్మించాలని, కోడుమూరు, గూడూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా అభివృద్ధి చేయాలని, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను 50 పడకలుగా అభివృద్ధి చేయాలన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 31న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో నియోజక వర్గంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు, రైతులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కోడుమూరు మండల కార్యదర్శి గఫూర్ మియా, మండల కార్యదర్శి హుస్సేనయ్య, నాయకులు వెంకట్, రాజశేఖర్, టి ఈరన్న, ఆంజనేయులు, జిపి ఈరన్న, రామాంజనమ్మ, కోటయ్య, రవి, మాధవ, కృష్ణయ్య, బీసన్న, గోపాల్, ఎర్ర మద్దిలేటి, మధు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు కెవి నారాయణ

టూరిజం హబ్‌గా సుంకేసుల అభివృద్ధి : కలెక్టర్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

సుంకేసులను పర్యాటక హబ్‌గా అభివద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా టూరిజం అధికారి విజయను జిల్లా కలెక్టర్ జి.సృజన ఆదేశించారు. శనివారం సుంకేసుల గ్రామంలో నిర్మాణంలో ఉన్న టూరిజం భవన నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే బోటింగ్ క్లబ్, ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. అందుకుగాను పనులపై ప్రణాళిక వేసుకొని పూర్తి చేయాలన్నారు.



టిడిపితోనే ఉజ్వల భవిష్యత్తు : గౌరు చరిత

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

టిడిపి అధికారంలోకి వస్తేనే ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టిడిపి పాణ్యం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శనివారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించడానికి తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసుకుని, టిడిపి వస్తే పేద ప్రజలకు జరగబోయే మంచిని వారికి వివరించారు. రాష్ట్రాన్ని దివాళా తీసిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించి మీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇచ్చే తెలుగుదేశం పార్టీని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నన్నురు గ్రామ నాయకులు విశ్వేశ్వర రెడ్డి, విజయుడు, ఖాజా మీయ, సర్కార్ బాషా, కే శేఖర్ రెడ్డి, దాసరి శేఖర్, మద్దిలేటి, వడ్ల బాషా, భూపాల్ రెడ్డి, నాగేశ్వర రావు,శేఖర్ రెడ్డి, జయన్న, జాకీర్, మొల్ల షఫీ, యస్.షేరు, చాంద్ బాషా, మోహన్, మునిస్వామి, మండల అధ్యక్షుడు గోవింద రెడ్డి, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, ఉప్పలపాడు సర్పంచ్ అయ్య స్వామి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, కార్యదర్శి కిరణ్, జిల్లా కార్యదర్శి కేతురు మదు, కే శివ శంకర్, కాల్వ రజాక్ బాషా, లోద్దిపల్లే గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

కాశిరెడ్డి ఆశ్రమానికి 200 ఆవులు, రూ.2 లక్షలు విరాళం

ప్రజాశక్తి - తుగ్గలి

మండలంలోని రాంపల్లి గ్రామంలో వెలసిన కాశిరెడ్డి నాయన ఆశ్రమం 18వ వార్షికోత్సవాల సందర్భంగా భక్తులు 200 ఆవులను, రూ. 2 లక్షలు నగదును విరాళంగా అందజేసినట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఆలయంలో కాశి నాయన స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. గోశాలకు బోగోలు గౌరారెడ్డి కుమారుడు జయ రంగారెడ్డి, భార్య ప్రమీల రూ. 1 లక్ష, రావులపల్లి మల్లిరెడ్డి భార్య శోభారాణి రూ. 1 లక్ష విరాళంగా అందజేశారు. గోనెగండ్ల మండలం చిన్న మారేడు పెద్ద నాగన్న 122 గోవులను ఆశ్రమానికి ఇచ్చారు. కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం రెడ్డి, హైదరాబాద్ ఓబులేసు, సర్పంచి మనేంద్ర, మాజీ సర్పంచ్ లాలన్న, కేశన్న, నరసింహులు, రంగస్వామి, చిట్యాల రాజు,చాకలి పెద్ద రంగన్న, డిపి రంగన్న, మల్లికార్జున గౌడ్, రామకృష్ణ, ప్రతాపరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న పాలక ప్రభుత్వాలు

- డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను దగా చేస్తున్నాయని డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు విమర్శించారు. శనివారం ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం పుట్టపాశం గ్రామానికి చెందిన కే మల్లికార్జున, సిఎం హనుమంతు, వెంకటేశు, నాగన్న, శ్రీను, గోకారి, దైవందిన్నె హనుమంత, రైతులు స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.కాశీం వలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ సుధాకర్ బాబు కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల సంక్షేమానికి ప్రస్తుత కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శులు కే సత్యనారాయణ గుప్త, ఎం కాశీం వలి, ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్ దేవిశెట్టి ప్రకాష్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్‌సి బజారన్న తదితరులు పాల్గొన్నారు.

అన్ని పంటలకూ బీమా పరిహారం ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ డిమాండ్

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్.

గత సంవత్సరం ఖరీఫ్‌లో వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిని దిగుబడి రాలేదని, అన్ని పంటలకూ బీమా పరిహారం ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానంగా పత్తి పంట కర్నూలు జిల్లాలో రెండు లక్షల 50 వేల హెక్టార్లు వేయగా దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం మరొకసారి పునరాలోచన చేసి దెబ్బతిన్న పంటలన్నిటికీ బీమా పరిహారం చెల్లించాలని కోరారు. గూడూరు, మద్దికేర, గోనెగండ్ల, దేవనకొండ, ఓర్వకల్లు మండలాల్లో నష్టపోయిన పత్తి పంటకు నష్టపరిహారం ఇవ్వకపోవడం దారుణమన్నారు. దేవనకొండ, పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, ఆస్పరి మండలాల్లో టమాటా పంట విపరీతంగా సాగు చేస్తారని, గత సంవత్సరం పంట సరిగా రాక, ధరలు లేక రైతులు బాగా నష్టపోయారని, రైతులకు ఒక్క పైసా కూడా పరిహారం రాలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి తనమాట నిలబెట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన చేసి నష్టపోయిన అన్ని రకాల పంటలకూ బీమా పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. **తుగ్గలి :** రైతులు వేసిన అన్ని పంటలకు బీమా చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలంలో అధికారులు కేవలం మూడు పంటలకు మాత్రమే బీమా వచ్చే విధంగా చేయడం దారుణమన్నారు. కంది, టమోటా, ఆముదం ఇతర పంటలకు బీమా ఇవ్వకుండా ప్రభుత్వం కేవలం వేరుశనగ, పత్తి, ఉల్లి తదితర పంటలకు మాత్రమే ఇవ్వడంతో మిగతా పంటల రైతులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతులు వేసిన అన్ని పంటలకు ఇన్సూరెన్స్‌ను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.

శ్రమ దోపిడీకి గురవుతున్న శ్రామిక మహిళలు : సిఐటియు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్.

పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వేధింపులు, అసమానతలు, శ్రమ దోపిడీకి గురవుతున్నారని సిఐటియు జిల్లా నాయకులు ఎం. గోపాల్ తెలిపారు. శనివారం స్థానిక కార్మిక కర్షక భవన్లో శ్రామిక మహిళ సమన్వయ కమిటీ సమావేశం నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పని చేసే ప్రదేశాల్లో వారికి మరుగుదొడ్లు, తాగునీరు, ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నా వాటిని పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ కార్యాలయాలలో పాటించడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్, బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ సంస్థలన్నీ కారు చౌకగా ప్రైవేటు పరం చేస్తుందని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబం గడవాలంటే భార్యాభర్తలిద్దరూ పని చేయాల్సిన పరిస్థితి ఉందని, మహిళలు పని చేసే చోట వారి బలహీనతలను ఆసరా చేసుకొని రకరకాలుగా వేధిస్తున్నారని చెప్పారు. చట్టాలు ఎన్ని ఉన్నా వారికి ఏమాత్రం ఉపయోగపడడం లేదని తెలిపారు. శ్రామిక మహిళలకు పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలన్నారు. చట్టాలు ఉపయోగం లోకి రావాలంటే మహిళలంతా ఐక్యమై పోరాటాలకు సిద్ధం కావాలని, అందుకు సిఐటియు జెండా అండగా ఉంటుందనిచెప్పారు. అనంతరం శ్రామిక మహిళా సమన్వయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో రేణుకమ్మ, ప్రమీలమ్మ, కె నర్సమ్మ, వి.ఈశ్వరమ్మ, బి.దేవమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఆర్టీసీ స్వీకర్స్ అండ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నరసింహులు, పి.దేవరాజు, యు.మద్దిలేటి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు ఎం. గోపాల్

శ్రీరామ్ నగర్‌లో స్పీడ్ బ్రేకర్లు వేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరామనగర్‌లో సిఎస్ఐ చర్చి లైన్ మెయిన్ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులు డిమాండ్ చేశారు. ఈ రోడ్డుపై స్పీడు బ్రేకర్లు వేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సేకరించిన సంతకాల అర్జీని వార్డు సచివాలయ కార్యదర్శి ఎం.జయలక్ష్మికి వార్డు ప్రజలతో సిపిఎం నాయకులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ నగర్‌లో హౌస్ నంబర్ 49/50ఎ-232 నుండి 49/50ఎ-253, (సిఎస్ఐ చర్చి) ఇంటి వరకు ఉన్న మెయిన్ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు లేనందువలన తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. గతంలో 2022లో సచివాలయ వార్డు కార్యదర్శికి సిపిఎంగా వీధి ప్రజలతో కలిసి వినతి పత్రం ఇచ్చినా ఇంతవరకు స్పీడ్ బ్రేకర్లు వేయలేదన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శి స్పందించి మాట్లాడుతూ స్పీడ్ బ్రేకర్లు వేయించి ప్రమాదాలు జరగకుండా చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.సుధాకర్, ఆర్.శేషం రాజు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.


శ్రీరామ్ నగర్ వార్డు సచివాలయ కార్యదర్శి జయలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

బాల అకాడమీ పాఠశాలలో వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

పట్టణంలోని బాల అకాడమీ పాఠశాలలో 'నేషనల్ డాక్టర్స్ డే'ను శనివారము ఘనంగా జరుపుకున్నారు. కరెస్పాండంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలతా మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవం గురించి వివరించారు. పాఠశాలల కరెస్పాండంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత, ఉపాధ్యాయ,ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.


వైద్యుల వేషధారణలో విద్యార్థులు

ప్రొఫెషనల్ సొసైటీతో జి.పుల్లయ్య కళాశాల ఒప్పందం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ప్రముఖ సంస్థ ప్రొఫెషనల్ సొసైటీతో జి.పుల్లయ్య ఇంజనీరింగ్ విద్యాసంస్థలు శనివారం అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. జి పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల, రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఉన్న విద్యార్థులను ఈ సొసైటీలో సభ్యులుగా నమోదు కార్యక్రమానికి శ్రీకారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్‌లోని ఆ సంస్థ చైర్ డాక్టర్ తారా సాయికుమార్, జి పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కళాశాల విద్యార్థులకు రాబోయే రోజుల్లో అనేక అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తారా సాయికుమార్ పేర్కొన్నారు. 22 సొసైటీలలో విద్యార్థులను సభ్యులుగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వై.పాండురంగయ్య, డాక్టర్ శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్రబోస్ పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ లైబ్రేరియన్ పెద్దక్క, ఉద్యోగులు, విద్యార్థులు, పాఠకులు మద్దూరు సుభాష్ చంద్రబోస్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

రేమటకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రహదారి నిర్మాణం చేపట్టాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామస్తులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి శనివారం వినతిత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రోడ్డు పూర్తిగా దెబ్బతిని మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గ్రామానికి అంబులెన్స్ సైతం రావడం లేదన్నారు. రోడ్డు ప్రయాణంలో ప్రమాదాలు జరిగి గ్రామ ప్రజలు మరణించినా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ప్రతాపరెడ్డి, ఎల్లారెడ్డి మదాసి, మదారి కురువ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న, వినోద్ కుమార్, ఆర్విపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హిందీ పాటల సంగీత విభావరి

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం 6 గంటలకు టీజీవి కళాక్షేత్రం ఆధ్వర్యంలో హిందీ సినిమా పాటల సంగీత విభావరిని ఏర్పాటు చేసినట్లు కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో హైదరాబాదు, బెంగుళూరు, రాయచూరు తదితర ప్రాంతాల నుంచి గాయకులు పాల్గొంటున్నారని, ముస్లిం సోదరులకు పండుగ కానుకగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు.

ఆర్‌బికెల్లో పంట బీమా జాబితా

ప్రజాశక్తి - మద్దికెర

మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలో 2022 ఖరీఫ్‌నకు సంబంధించిన పంట బీమా జాబితాను ప్రదర్శనకు ఉంచినట్లు వ్యవసాయ అధికారి రవికుమార్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 3200 మంది రైతులకు ప్రభుత్వం నుండి ఉచిత బీమా రూ. 5 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ జాబితాను రైతులందరూ చూసుకోవాలని, ఏమైనా లోటు పాట్లు ఉంటే రైతు భరోసా అసిస్టెంట్లను, వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

3న స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఈ నెల 3న సునయన ఆడిటోరియంలో స్పందన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.సృజన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.